క్రీడలతో మానసికోల్లాసం

కొత్తపల్లి, జనవరి 17: శారీరక, మానసికోల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియం, ఎస్సారార్ కళాశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న యూనిటీ కప్ 2024 క్రికెట్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోటీల నిర్వాహకులను అభినందించారు. కరీంనగర్ క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు యాదగిరి, నిర్వాహకుడు సురేశ్ మాట్లాడుతూ, ఈ నెల 20లోగా లీగ్ దశ పోటీలు ముగుస్తాయని, 21న క్వార్టర్స్, సెమీఫైనల్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాష్ట్ర సహాధ్యక్షుడు నాగుల నరసింహస్వామి, సహాధ్యక్షుడు రాగి శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు సర్దార్ హర్మీందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేశ్, సుమంత్ రావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామస్వామి, కాంతయ్య, కృష్ణ మోహన్, కరీంనగర్ క్రికెట్ క్లబ్ కార్యదర్శి పుల్లమల్ల ప్రసాద్, సుల్తానాబాద్ క్రికెట్ క్లబ్ కార్యదర్శి సిలివేరి మహేందర్, నిర్వాహకులు అమన్, మహర్షి పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి

'ప్రజలను మోసగించేందుకు కాంగ్రెస్, బీజేపీ ప్రయత్నం'

గంగాధర, జనవరి 17: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్, రాముడి పేరుతో బీజేపీ తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి మరోసారి సిద్ధమవుతున్నాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆరు గ్యారెంటీలను పూర్తిగా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రజాపాలన పేరుతో దరఖాస్తులు స్వీకరిస్తూ కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు వేములవాడ, కొండగట్టు అభివృద్ధికి ఎంపీ బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. యాదాద్రి దేవాలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, దేవుడి పేరుతో ఎప్పుడూ రాజకీయాలు చేయలేదని పేర్కొన్నారు. రాముడి పేరు చెప్పకుండా ఓట్లడిగే దమ్ము బీజేపీకి ఉందా? అని ప్రశ్నించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించి బీఆర్ఎస్‌కు పట్టంగట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

దవాఖానలో సమ్మయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్


దవాఖాన ఆవరణలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో గోడు వెల్లబోసుకుంటున్న సమ్మయ్య భార్య గీత

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- హన్మాజీపల్లికి చెందిన కూరపాటి సమ్మయ్యకు పరామర్శ

విద్యానగర్, జనవరి 17: ఆత్మహత్యాయత్నం చేసి కరీంనగర్‌లోని దవాఖానలో చికిత్స పొందుతున్న గన్నేరువరం మండలం హన్మాజీపల్లి గ్రామానికి చెందిన కూరపాటి సమ్మయ్యను మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు బుధవారం బీఆర్ఎస్ నాయకుడు గంప వెంకన్నతో కలిసి పరామర్శించారు. అనంతరం సమ్మయ్య కుటుంబసభ్యులతో మాట్లాడారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ విషయం సీపీ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గన్నేరువరం ఎంపీపీ లింగాల మల్లారెడ్డితో తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని సమ్మయ్య భార్య గీత గోడు వెల్లబోసుకున్నారు. తన భర్త ఆత్మహత్యాయత్నానికి కారకుడైన అతడిపై చర్యలు తీసుకోవాలని కోరింది. తమపై రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్నాడని, గతనెల 5న తిమ్మాపూర్ సీఐ తమ ఇంటికి కానిస్టేబుల్‌ను పంపించి పోలీస్‌స్టేషన్‌కు రమ్మని తన భర్తను సాయంత్రం వరకు కూర్చోబెట్టుకొని నువ్వు గ్రామంలో తిరగవద్దని, రాజకీయంగా ఎంపీపీకి వ్యతిరేకంగా పోవద్దని బెదిరించి పంపించాడని చెప్పింది. మరుసటి రోజు గన్నేరువరం ఎస్ఐ తన భర్తకు కానిస్టేబుల్‌తో ఫోన్ చేయించి స్టేషన్‌కు పిలిపించి కొట్టి ఎంపీపీకి వ్యతిరేకంగా ఏ పని చేయవద్దని బెదిరించి పంపించాడని చెప్పింది. పోలీసు అధికారులు తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరింది.

'కాంగ్రెస్ నాయకుల ప్రోద్బలంతోనే కేసులు'

తెలంగాణచౌక్, జనవరి 17: కాంగ్రెస్ నాయకుల ప్రోద్బలంతోనే జగిత్యాలలో సీపీఎం నాయకులపై పోలీసులు అక్రమంగా కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని సీపీఎం జాతీయ కమిటీ సభ్యుడు నాగయ్య ఆరోపించారు. నగరంలోని పార్టీ కార్యాలయం భవనం (ముకుందలాల్ మిశ్రా)లో బుధవారం ఆయన రాష్ట్ర కమిటీ సభ్యుడు రమణ, జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. జగిత్యాల పట్టణంలోని 200 ఎకరాల ప్రభుత్వ స్థలంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మూడువేల మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే జగిత్యాల కాంగ్రెస్ నాయకులు ఆ భూమిని ఆక్రమించుకోవాలనే కుట్రలతో పోలీసులతో దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేసిన సీపీఎం నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు దక్కాల్సిన భూమి కోసం సీఎం రేవంత్‌రెడ్డిని కలుస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, బీమాసాహెబ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, జనవరి 17: జిల్లాలోని తెలంగాణ మైనార్టీ గురుకులాల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ అధికారి పవన్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతిలో మొత్తం సీట్లు, 6, 7, 8 తరగతుల్లో మిగిలిన సీట్లు, ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ, ఎంఈసీ, ఒకేషనల్‌లో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సుల్లో ప్రవేశానికి ఆసక్తి గల విద్యార్థులు వెబ్‌సైట్ tmreistelangana. cgg. gov. in లో ఫిబ్రవరి 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు సెల్ నంబర్ 82475 06232, 91600 48786లో సంప్రదించాలని పేర్కొన్నారు.

చొప్పదండి/కరీంనగర్ రూరల్, జనవరి 17: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఐదో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సమత, చొప్పదండి బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. వివరాలకు వెబ్‌సైట్ http// www.tswreis.ac.inలో సంప్రదించాలని సూచించారు.

స్కాలర్‌షిప్ కోసం..

కలెక్టరేట్, జనవరి 17: జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఇంటర్ ఆపై చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు వెబ్‌సైట్ http;// telangana epass. cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కరీంనగర్‌రూరల్: వరిని పరిశీలిస్తున్న వ్యవసాయ సహాయ సంచాలకుడు రణధీర్‌రెడ్డి

పంట పొలాల పరిశీలన

గంగాధర, జనవరి 17 : మండలంలోని హిమ్మత్‌నగర్, గంగాధర గ్రామాల్లో క్షేత్రపర్యటనలో భాగంగా వరి పొలాలను మండల వ్యవసాయాధికారి రాజు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరిలో మొగి పురుగు, జింక్ లోపాన్ని గమనించి, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, జనవరి 17: రైతులు పంట పొలాల్లో మొగి పురుగు నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ సహాయ సంచాలకుడు రణధీర్ రెడ్డి సూచించారు. మండలంలోని చెర్లభూత్కూర్, మొగ్దుంపూర్ గ్రామాల్లో బుధవారం ఆయన పలువురు రైతుల పంట పొలాలను పరిశీలించారు. రైతులకు మొగి పురుగు నివారణ చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఈవో స్వర్ణలత, రైతులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Neduri Rajesh, S/o: Eshwaraiah, Age: 28 years, Occ: Private employee, R/o: H.No. 5-1-21, Jammikunta village mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Jammikunta Municipality limits, a RCC slab ground floor and tin sheet roof first floor house bearing number 5-1-35/3 total place to an extent of 92.50 Square yards its equivalent to an extent of 77.33 Square meters, in which a constructed RCC slab house was to an extent of 414.10 Square feets, and open place to an extent of 46.49 Square yards within the boundaries

bounded on: North: Gally, South: House of Neduru Venkatesh, East: House of Neduru Srinivas, West: Gally, is situated Jammikunta village and mandal of Karimnagar dist

Date: 17-01-2024

Sd/-G.LAXMANA MURTHY
Advocate
Huzurabad. Cell: 9440369866

నేడు ఇంటర్వ్యూలు

కమాన్‌చౌరస్తా, జనవరి 17: ప్రైవేట్ సంస్థ పేటీఎంలో నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగావకాశాలు ఉన్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి కే దేవేందర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 18న కరీంనగర్‌లోని జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆ సంస్థ మార్కెటింగ్ విభాగం ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు హాజరుకావచ్చని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ. 15,500 నుంచి రూ. 21 వేల వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 99891 52622, 98493 31903, 80084 69634, 83092 15551, 72076 59969, 93926 64569 నంబర్లలో సంప్రదించాలన్నారు

'మతం పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలి'

మానకొండూర్, జనవరి 17: కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ మతం పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలని యూత్ కాంగ్రెస్ మానకొండూర్ మండల ప్రధాన కార్యదర్శి ముక్కెర సతీశ్‌కుమార్ హితవు పలికారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బండి సంజయ్ మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతారని ఆరోపించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే దేశద్రోహులనే ముద్రవేస్తారని మండిపడ్డారు. హిందూత్వ ఎజెండాతో పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలోని ఎన్ని హిందూ ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు, వేములవాడ, ధర్మపురి దేవాలయాల అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకువచ్చారో బండి సంజయ్ శ్వేతపత్రం విడుదల చేయాలని పేర్కొన్నారు.

హిట్ అండ్ రన్ యాక్ట్ తొలగించాలి

హుజూరాబాద్‌టౌన్, జనవరి17: కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన హిట్ అండ్ రన్ యాక్ట్‌ను పూర్తిగా తొలగించాలనే డిమాండ్‌తో హుజూరాబాద్ టౌన్ లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేసీ క్యాంపులోని అసోసియేషన్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన, సమ్మె నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై కొద్దిసేపు ధర్నా చేశారు. ఆందోళనలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ సలీం, కార్యదర్శి ఎండీ మాజీద్, ఉపాధ్యక్షుడు ఎండీ జానీ, కోశాధికారి జనార్దన్, నాయకులు ఎండీ సజ్జు, వీ రమేశ్, తిరుపతి, హైమద్, రషీద్, రాంప్రసాద్, గౌస్, మహముద్‌ఖాన్, జగన్నాథం, మల్లయ్య, శంకరయ్య, హరిశంకర్, మోహినొద్దీన్, శ్రీను, అరవింద్, స్వామి, మల్లారెడ్డితో పాటు సుమారు వంద మందికి పైగా డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడికి సన్మానం

గన్నేరువరం, జనవరి17: గుండ్లపల్లిలో బుధవారం టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డిని టీసీపీఎస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్ నాయకుడు బేతేల్లి సమతా రాజేందర్ రెడ్డితో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో టీపీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఉమాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దవాఖానలో ఆగని లావాదేవీలు

- నవంబర్ ఒకటిన అకౌంట్స్ అప్పగించినా...
- డబ్బులు డ్రా చేసిన వైద్యాధికారులు

విద్యానగర్, జనవరి 17: కరీంనగర్ ప్రభుత్వ దవాఖాన అకౌంట్స్ అన్ని గత నవంబర్ ఒకటిన దవాఖాన సూపరింటెండెంట్‌కు గత సూపరింటెండెంట్ అందించారు. అయినా, నవంబర్ 7 నుంచి 15వ తేదీ వరకు రూ.3,69,432 ఏఆర్టీ సెంటర్ నుంచి డ్రా చేసినట్లు తెలిసింది. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నవంబర్ ఒకటిన పూర్తి స్థాయిలో దవాఖానతో పాటు అకౌంట్స్ అన్ని అప్పగించాలనే నిబంధనలున్నా వాటిని తుంగలో తొక్కుతున్నారు. రూ. లక్షలు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై వైద్యాధికారులు విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి. చివరికి కలెక్టర్ ఆదేశాలతో అకౌంట్స్ అప్పగించినట్లు సమాచారం. టీహబ్‌కు సంబంధించిన లావాదేవీలు సైతం నేటి వరకు పాత సూపరింటెండెంట్ అప్పగించలేదని తెలిసింది. కాగా, అకౌంట్స్ విభాగంలో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని పలువురు వైద్యులు కోరుతున్నారు.

ఆర్థిక సాయం అందజేత

గంగాధర, జనవరి 17: గర్భకుర్తికి చెందిన పోలంపెల్లి శంకర్ ప్రమాదంలో గాయపడగా, నాయకుడు తూడి లచ్చయ్య పరామర్శించి, రూ.10 వేలు అందజేశారు. అలాగే, గ్రామానికి చెందిన గుర్రం హరిప్రసాద్ మరణించగా, కుటుంబసభ్యులకు రూ.10 వేలు అందజేశారు.

పెన్షన్ ఒకటో తేదీన ఇవ్వాలి

హుజూరాబాద్‌టౌన్, జనవరి17: రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ ప్రతి నెలా ఒకటో తేదీన చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (తాప్రా) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, గౌరవాధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, కట్ట నాగభూషణాచారి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తాప్రా హుజూరాబాద్ అధ్యక్షుడు శనిగరం నరేందర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీవో కార్యాలయంలో ఎస్టీవోలు మోయిజ్ జహాన్, పీ శివరామకృష్ణతో కలిసి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను మంజూరు చేయాలని, నూతన పీఆర్‌సీని వెంటనే ప్రకటిస్తూ, జూలై 2023 నుంచి అమలు చేయాలని కోరారు. తాప్రా నాయకులు సమ్మయ్య, వీరస్వామి, చంద్రయ్య, మల్లారెడ్డి, సనత్‌కుమార్, రామకృష్ణయ్య, రాజిరెడ్డి, మొగిలయ్య, పీ రామకృష్ణ, జీ బుచ్చిరాజం, వీ భాస్కర్, టీ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

VEHICLE FOR SALE

★Maruthi Shift Dzire Model: Reg No. TS16ES0004 Contact No. INDUSIND BANK Cell: 9493260274
NTK-316695

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
నమస్తే తెలంగాణ
4 లైన్లకు 200/-
50/- అదనపు లైన్
3+1
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

జాతర కమిటీ ఎన్నిక

కరీంనగర్ రూరల్, జనవరి 17: నగునూర్‌లోని సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీని బుధవారం సర్పంచ్ ఉప్పల శ్రీధర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బత్తిని దిలీప్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కన్నమల్ల కోటేశ్వర్, కోశాధికారిగా వెంకన్న ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు అంకమల్ల శ్రీనివాస్, సాయిల వినయ్ సాగర్, మాజీ ఎంపీటీసీ వరి భద్రయ్య, కస్తూరి రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్ గౌడ్, బోనగిరి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్లకు షోకాజ్ నోటీసులు

కార్పొరేషన్, జనవరి 17: కరీంనగర్ నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగంలో పని చేస్తున్న 17 మంది బిల్ కలెక్టర్లు ఆస్తి పన్ను వసూళ్ల విషయంలో నిర్లక్ష్యం చేయగా బుధవారం ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రెండు నెలల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగియనుండగా, నగరపాలక సంస్థలో తక్కువగా ఆస్తి పన్ను వసూలైంది. పన్ను వసూళ్ల శాతాన్ని పెంచాలని మున్సిపల్ కమిషనర్, అడిషనల్ కమిషనర్ ఇప్పటికే రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆస్తి పన్ను అతి తక్కువగా వసూలు చేసిన 17 మందికి నోటీసులు జారీ చేశారు.

శ్రీరామ పాదుకలతో పాదయాత్ర

కరీంనగర్ రూరల్, జనవరి 17: అయోధ్య నుంచి శ్రీరామ పాదుకలను పాదయాత్రగా తీసుకురాగా చెర్లభూత్కూర్ గ్రామంలో గ్రామస్తులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో అర్చకుడు శ్రీనివాస్ శర్మ, సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, కిష్టయ్య, గోపాల్, రాజ్‌కుమార్, రాజశేఖర్, అనిల్, ఆదిత్య, గోపాల్, రాజ్‌గోపాల్, రాములు, నర్సయ్య, సునీత, రాణి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

20న మెగా జాబ్ మేళా

కమాన్‌చౌరస్తా/హుజూరాబాద్‌టౌన్, జనవరి 17: జిల్లా కేంద్రంలోని మంకమ్మతోట శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి, సాహితీ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ రాముల కుమార్ తెలిపారు. బుధవారం వారు కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఎంబీఏ, ఫార్మసీ, బీటెక్ పూర్తయిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, సాహితీ ఫౌండేషన్ చీఫ్ కో ఆర్డినేటర్ మార్క సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

బకాయిల వసూలుకు వెళ్లిన విద్యుత్ సిబ్బందిపై దాడి

ముకరంపుర, జనవరి 17: విద్యుత్ బిల్లు బకాయిల వసూలు కోసం వెళ్లిన విద్యుత్ సిబ్బందిపై ఓ వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన చర్చనీయాంశంగా మారింది. నగరంలోని టౌన్-1 సెక్షన్‌కు చెందిన జేఎల్ఎంలు సుగుణాకర్, సధాకర్ బుధవారం సుభాష్ నగర్ ప్రాంతంలో బిల్లు బకాయిల వసూలు కోసం వెళ్లారు. బకాయి ఉన్న ఓ ఇంటికి వెళ్లి ఫ్యూజు తీసే సమయంలో అక్కడే ఉన్న ఓ వ్యక్తి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. విద్యుత్ సిబ్బంది ఎంత నచ్చజెప్పినా సదరు వ్యక్తి వినిపించుకోకుండా దుర్భాషలాడాడు. ఈ తతంగాన్ని విద్యుత్ సిబ్బంది తమ సెల్ ఫోన్‌లో వీడియో తీస్తుండగా వారిపై ఒక్కసారిగా దాడికి పాల్పడగా సెల్‌ఫోన్ మురుగు కాల్వలో పడిపోయింది. ఈ హఠాత్పరిణామంతో విద్యుత్ సిబ్బంది ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి, వారి సూచన మేరకు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

కమాన్‌చౌరస్తా, జనవరి 17: ఉపాధ్యాయుల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని పీఆర్టీయూ టీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఫిలిం భవన్‌లో బుధవారం సంఘం జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ అధ్యక్షతన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తారన్నారు. అనంతరం ఆయనను ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సభ్యులు కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

గోత్రాల కులసంఘం జిల్లా నూతన కమిటీ

సైదాపూర్, జనవరి17: మండలకేంద్రంలోని గోత్రాల కుల సంఘ భవనంలో బుధవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరిశెట్టి శ్రీనివాస్, రాష్ట్రప్రధాన కార్యదర్శి తాళ్ల వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని శంకరయ్య, జిల్లా అధ్యక్షుడు తిప్పిరిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా తిప్పిరిశెట్టి చిరంజీవి, జిల్లా అధ్యక్షుడిగా తాళ్ల మధుకర్, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గందెశ్రీ రాజు, కోశాధికారిగా గందెశ్రీ భద్రయ్య, ఉపాధ్యక్షుడిగా పుప్పాల శ్రీధర్, సహాయ కార్యదర్శిగా గందెశ్రీ గణేశ్, ముఖ్య సలహాదారుగా పుప్పాల మొండయ్య, ఆర్గనైజర్‌గా పుప్పాల శ్రీనివాస్, కార్యవర్గసభ్యులుగా రాకేశ్, అజయ్, బాలకృష్ణ ఎన్నికయ్యారు. నాయకులు పోషయ్య, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

పోస్టల్ సేవలపై అవగాహన కల్పించాలి

చొప్పదండి, జనవరి17: తపాలా శాఖ పోస్టాఫీస్ ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ చిలుక రవీందర్ పోస్టల్ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ సూపరింటెండెంట్ శివాజీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ, పోస్టల్ పథకాలను అర్హులకు చేరువ చేసేందుకు పోస్టల్ సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. పోస్ట్ మాస్టర్ రమేశ్, ఐపీపీ మేనేజర్ రాజేశ్, మెయిల్ ఓవర్సీర్ శేఖర్, పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరించాలి

హుజూరాబాద్‌టౌన్, జనవరి17: పట్టణంలోని ఇటుక బట్టీలు, రెస్టారెంట్లు, హోటల్స్, దుకాణాలను బుధవారం ఆపరేషన్ స్మైల్ టీం పరిశీలించింది. ఆయా చోట్ల పిల్లలు ఎవరైనా పని చేస్తున్నారా? అని బృందం ఆరా తీసింది. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్ మాట్లాడుతూ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అందరూ సహకరించాలన్నారు. హుజూరాబాద్ లేబర్ ఆఫీసర్ చందన, బాలల పరిరక్షణ అధికారి రమేశ్, చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ ప్రియాంక, పోలీస్ కానిస్టేబుల్ రవీందర్ పాల్గొన్నారు.

గ్రామసభ వెలవెల

చిగురుమామిడి, జనవరి 17: మండల కేంద్రంలో బుధవారం నిర్వహించ